www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

సంపుటి: 01 | సంచిక: 92 | హైదరాబాద్ | శుక్రవారం | 20-06-2025 | పేజీలు: 04 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

## 21న ఎల్బీ స్టేడియంలో వేడుకగా యోగా దినోత్సవం

**సిద్దిపేట పవర్, తెలంగాణ బ్యూరో:** జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్టు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. యోగా దినోత్సవ ఏర్పాట్లను ఎల్బీ స్టేడియంలో గురువారం ఆయన పరిశీలించారు. జూన్ 20న ఎల్బీ స్టేడియంలో.. 24 గంటల ముందు కౌంట్ డౌన్ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు కిషన్‌రెడ్డి వెల్లడించారు. ఈ వేడుకల్లో ప్రముఖ యోగా సంస్థలు, విద్యాసంస్థలు, సామాజిక సంస్థలు భాగస్వామ్యమవుతున్నాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శ్రీనివాస వర్మ, పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, శాసనమండలి సభ్యులు పాల్గొంటారని తెలిపారు. యోగాకు సంబంధించిన ఆర్గనైజేషన్స్ అసోసియేషన్ సభ్యులు, ప్రముఖ నటి ఖుష్బూ, మీనాక్షి చౌదరి, సాయి దుర్గా తేజ్ పాల్గొంటారని వివరించారు





## యూకేకి బయల్దేరిన కేటీఆర్

- ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరంలో కీలక ఉపన్యాసం ఇవ్వనున్న కేటీఆర్
- తెలంగాణ ప్రగతిని వివరించనున్న వైనం
- పెట్టుబడులు, పారిశ్రామిక విధానాలపై చర్చ

2

## సిట్ కీలక నిర్ణయం.. ప్రభాకర్ రావు అరెస్ట్‌కు రంగం సిద్ధం..!

- త్వరలో సుప్రీంకోర్టును ఆశ్రయించనున్న పోలీసులు
- ప్రభాకర్ రావు విచారణకు సహకరించడం లేదని సుప్రీం కోర్టుకు సిట్
- ప్రభాకర్ రావుకు ఇచ్చిన రిలీఫ్ రద్దు చేయాలని కోరనున్న సిట్



3

# బనకచర్లను అడ్డుకోండి..

**కేంద్ర జల్‌శక్తి మంత్రికి సీఎం రేవంత్, ఉత్తమ్ కుమార్ వినతి..**

**తెలంగాణ ప్రయోజనాలకు విరుద్ధంగా బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదన..**

**జీడబ్ల్యూడీటీ, రాష్ట్ర పునర్విభజన చట్టం ఉల్లంఘనలకు పాల్పడుతున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం..**

గోదావరిలో 1000, కృష్ణాలో 500 టీఎంసీల జలాల వినియోగానికి బ్లాంకెట్ ఎన్‌వోసీ ఇవ్వండి..

తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడబోం: సీఎం రేవంత్ రెడ్డి



3

## హైదరాబాద్ మెట్రో విస్తరణకు అనుమతివ్వండి..

- హైదరాబాద్ మెట్రో రెండో దశకు అనుమతివ్వాలని కేంద్రానికి సీఎం విజ్ఞప్తి
- కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో రేవంత్ రెడ్డి భేటీ
- 76.4 కి.మీ. మేర మెట్రో ఫేజ్ 2 ప్రతిపాదన
- రూ.24,269 కోట్ల ప్రాజెక్టు, కేంద్రంతో కలిసి చేపట్టేందుకు రాష్ట్రం సిద్ధం
- సవరించిన డీపీఆర్ సమర్పించామని కేంద్ర మంత్రికి వివరణ
- కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ కు సీఎం రేవంత్ రెడ్డి వినతి

## బూతులు తెలుసుకున్నంత సులువు కాదు.. బేసిన్ ల గురించి తెలుసుకోవడం!

బ్యాగుల మీద ఉన్న నాలెడ్జ్.. రేవంత్ రెడ్డికి బేసిన్ ల మీద లేదు..

అఖిలపక్షం మీటింగ్ ను రాజకీయాలకు వేదికగా మార్చారు..



3

## నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా

- కాంగ్రెస్ కు దమ్ముంటే రిపోర్ట్ వచ్చాక చర్యలు తీసుకోవాలి
- ఈ ప్రాజెక్టుకు కేబినెట్ ఆమోదం లేకుండా ఉంటదా?
- చిన్న నిర్ణయమైనా కేబినెట్ లో పెట్టాలని కేసీఆర్ అన్నారు
- పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్లు రాష్ట్రం స్థితి
- ఇది గూడు కూల్చే సర్కార్
- ఎంపీ ఈటల రాజేందర్



3

## అబద్ధపు హామీలతో ఆగం చేసిండు

వాసాలమర్రిలో ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం చుట్టిన మంత్రి పొంగులేటి

మొదటి లబ్ధిదారు ఆగవ్వకు ఇంటి పట్టా, లక్ష రూపాయల చెక్కు అందజేత

పర్యటనలో మంత్రితో పాటు స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు




2

## ఇంగ్లీష్ మాట్లాడే వారికి త్వరలో సిగ్గుపడే రోజులు

**త్వరలో ఇంగ్లీష్ మాట్లాడే వారు సిగ్గుపడుతారు..**

భారతదేశ భాషా వారసత్వాన్ని తిరిగి పొందాల్సిన సమయం వచ్చింది..

మన దేశ భాషలు మన సంస్కృతికి రత్నాలు ..

భారతీయ భాషలపై అమిత్ షా కీలక వ్యాఖ్యలు..



3

## దేవాదుల గోదావరి బేసిన్‌లోనే ఉన్నదా?

బనకచర్ల ఎక్కడున్నది? బేసిన్ కిందకొస్తుంది?

నల్లమల.. తెలంగాణనా? రాయలసీమనా?

ఇవీ బనకచర్లపై ఎంపీల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అడిగిన ప్రశ్నలు

ప్రాజెక్టులపై అవగాహనారాహిత్యం తేటతెల్లం

కనీస ప్రిపరేషన్ లేకుండానే కీలక సమావేశం

రాష్ట్ర నదులు, ప్రాజెక్టులు, అడవులపై సీఎం అడిగిన ప్రశ్నలతో విస్తుపోయిన అధికారులు

సోషల్ మీడియాలో విమర్శలు.. లైవ్ నిలిపివేత

రేవంత్‌రెడ్డి నోట.. 'మా కాళేశ్వరం' మాట..!

మా కాళేశ్వరానికి అడ్డం పడ్తున్నరంటూ వ్యాఖ్య




2

## 'గట్టి' నేతకు భంగపాటు.. ముఖ్యనేత రాజకీయ ఉచ్చులో చిక్కుకొని విలవిల!

- ఒకప్పుడు ముఖ్యమంత్రి రేసులో ఉన్న నేత
- పార్టీలో, ప్రభుత్వంలో సమ ప్రాధాన్యం
- నేడు పదవి కోసం ముఖ్యనేతపై ఆధారపడే పరిస్థితి
- చక్రంతిప్పి పరోక్షంగా దెబ్బకొట్టిన ముఖ్యనేత
- అధిష్ఠానానికి నిధులు సమకూర్చే బాధ్యత అప్పగింత
- పర్సంటేజీ మంత్రి అంటూ ఇంటాబయట ప్రచారం
- నివేదికలను వివిధ మార్గాల ఢిల్లీ పెద్దలకు చేరవేత



2

## భట్టి గారూ.. మీ ప్రాజెక్టులు కూలలేదా?!

పెద్దవాగుకు గండి..

వట్టెం పంప్ హౌస్ ఇదివరకే మునక

కూలిన సుంకిశాల..

ఎస్ఎల్‌బీసీలో ఎనిమిది మంది కార్మికుల మృతి

నాగార్జునసాగర్, శ్రీశైలం ఇదే తరహా పరిస్థితులు

మా ప్రాజెక్టులు చెక్కుచెదరలేదంటూ భట్టి ఇటీవల వ్యాఖ్యలు

డిప్యూటీ సీఎంవి అబద్ధాలంటూ సోషల్ మీడియాలో ట్రోలింగ్



2

20.06.2025
శుక్రవారం | హైదరాబాద్

# 'గట్టి' నేతకు భంగపాటు.. ముఖ్యనేత రాజకీయ ఉచ్చులో చిక్కుకొని విలవిల!

- ఒకప్పుడు ముఖ్యమంత్రి రేసులో ఉన్న నేత
- పార్టీలో, ప్రభుత్వంలో సమ ప్రాధాన్యం
- నేడు పదవి కోసం ముఖ్యనేతపై ఆధారపడే పరిస్థితి
- చక్రంతిప్పి పరోక్షంగా దెబ్బకొట్టిన ముఖ్యనేత
- అధిష్ఠానానికి నిధులు సమకూర్చే బాధ్యత అప్పగింత
- పర్సంటేజీ మంత్రి అంటూ ఇంటాబయట ప్రచారం
- నివేదికలను వివిధ మార్గాల ఢిల్లీ పెద్దలకు చేరవేత

**హైదరాబాద్ జూన్ 19(సిద్దిపేట పవర్):**

ఒకప్పుడు ముఖ్యమంత్రి అభ్యర్థిగా పోటీలో ఉన్న నేత.. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంలో కీలక పాత్ర పోషించిన నాయకుడు.. ముఖ్యమంత్రి ఎంపిక సమయంలోనూ అధిష్ఠానం ఆయన సూచనలను పరిగణలోకి తీసుకున్నదని చెప్తుంటారు. సీఎం కాకపోయినా, ప్రభుత్వం ఏర్పడిన తొలినాళ్లలో పార్టీలో, ప్రభుత్వంలో సమాన ప్రాధాన్యం దక్కింది. ప్రభుత్వ నిర్ణయాల్లో కీలక పాత్ర పోషించారు. కానీ ఏడాదిన్నర కాలంలోనే పరిస్థితి తలకిందులయ్యింది. 'మీ శాఖలను తొలిగించాలని అధిష్ఠానం చెప్పింది. కానీ నేను అడ్డుపడటం వల్లే ఇంకా కొనసాగుతున్నారు' అంటూ ముఖ్యనేత ఆయన ముఖం మీదే చెప్పే స్థాయికి దిగజారిపోయింది. ఇలా ఎందుకు జరిగింది? దీని వెనుక ఉన్నది ఎవరు? అనేది అత్యంత ఆసక్తికరం. కాంగ్రెస్ వర్గాల్లో ఇప్పుడిదే హాట్ టాపిక్.

**'పెద్ద' బాధ్యతల పేరుతో..**

సదరు మంత్రికి తనతో సమానంగా ప్రాధాన్యం దక్కడంపై ముఖ్యనేత మొదటి నుంచీ అసంతృప్తితో ఉన్నట్టు కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతున్నది. అధిష్ఠానం వద్ద ఆయన పలుకుబడిని చూసి, నేరుగా ఢీకొట్టలేమని నిర్ధారణకు వచ్చినట్టు చెప్పుకుంటున్నారు. ఆయన ప్రాధాన్యాన్ని తగ్గించేందుకు ప్లాన్ వేసినట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఢిల్లీ పెద్దలకు నిధులు సమకూర్చే 'పెద్ద' శాఖను ఆయనకు అప్పగించినట్టు పేర్కొంటున్నారు. దీనికి మొదట్లో ఆయన అంగీకరించకపోయినా, అధిష్ఠానం పెద్దలను సంతృప్తి పరిచేలా పనిచేసే మార్గమంటూ ఇతర నేతల ద్వారా చెప్పించి, ఒప్పించినట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఢిల్లీకి నిధులు సమకూర్చే క్రమంలో బిల్లులకు ధరలు నిర్ణయించారని, వాటిని వసూలు చేసే పనిని ఆయనకు అప్పగించారని చర్చ జరుగుతున్నది.

**ఇంటాబయట అవినీతి ముద్ర**

పెద్దలను సంతృప్తిపరిచే పని అప్పగించారంటూ సంతోషంగా తీసుకున్న సదరు నేత, నిక్కచ్చిగా బిల్లులు వసూలు చేసినట్టు కాంగ్రెస్ వర్గాలు చెప్తున్నాయి. దీంతో ఆయనపై ఇంటా, బయట అవినీతి ముద్ర పడిందని పేర్కొంటున్నారు. బిల్లుల చెల్లింపుల్లో 20 శాతం కమీషన్ తీసుకుంటున్నారంటూ ముఖ్యనేత అనుచరులు లీకులు ఇచ్చి ప్రచారం చేశారట. చివరికి ప్రజాప్రతినిధులను కూడా వదలడం లేదంటూ సొంతపార్టీ నేతలతో అధిష్ఠానానికి ఫిర్యాదులు చేయించినట్టు చర్చ జరుగుతున్నది. మీడియా సంస్థలకు లీకులు ఇచ్చి వరుసగా కథనాలు వచ్చేలా ప్లాన్ చేసినట్టు చెప్పుకుంటున్నారు. దీనికితోడు సచివాలయంలో కాంట్రాక్టర్లు నిరసన తెలపడం, రియల్టర్లు ప్రెస్‌మీట్లు పెట్టడం వంటి పరిణామాలు ఢిల్లీ పెద్దల వరకు చేరినట్టు సమాచారం.

**నేరుగా అధిష్ఠానానికి ఫిర్యాదులు**

రాష్ట్రానికి చెందిన దళిత ఎమ్మెల్యేలు కొందరు సదరు మంత్రి 20 పర్సెంట్ అవినీతిపై ఆధారాలతో సహా అధిష్ఠానానికి రహస్యంగా ఫిర్యాదు చేసినట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. మంత్రివర్గ విస్తరణ ముసుగులో ముఖ్యనేతే వ్యూహాత్మకంగా ఆ ఎమ్మెల్యేలను ఢిల్లీకి పంపినట్టు ఒక వర్గం కాంగ్రెస్ నేతలు చెప్తున్నారు. ఢిల్లీ పెద్దలు వాటిని రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జికి పంపించి, విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ఆదేశించినట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ ఫిర్యాదుపై రహస్య విచారణ జరపగా ఆరోపణలు నిజమేనంటూ నిర్ధారించినట్టు తెలిసింది. బిల్లుల చెల్లింపులకు 816 శాతం కమీషన్ తీసుకున్నారని, ఆయన బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి ఇప్పటి వరకు దాదాపు రూ.25 వేల కోట్ల బిల్లుల్లో కమీషన్లు తీసుకున్నారని తేలినట్టు చర్చ జరుగుతున్నది. పార్టీకి చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలకు కూడా వదల్లేదని అధిష్ఠానానికి నివేదికలు వెళ్లినట్టు సమాచారం.

## నాడు చక్రం తిప్పిన నేత..

సదరు మంత్రిగారి కుటుంబం తరతరాలుగా కాంగ్రెస్ పార్టీనే నమ్ముకొని ఉన్నది. ఎన్నికలకు ముందు పాదయాత్రలు చేశారు. ప్రజలకు ఇచ్చిన గ్యారంటీల హామీ పత్రంలో ఆయన సంతకం కూడా ఉన్నది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి ఎవరన్న ప్రశ్న తలెత్తినప్పుడు మెజార్టీ నాయకులు ఆయనవైపే చూశారు. సీఎం ఎంపిక సమయంలో అధిష్ఠానం ఆయనను ప్రత్యేకంగా పిలిపించుకున్నది. కొన్ని సమీకరణలు, లెక్కల కారణంగా ఆయనకు సీఎం పదవి తృటిలో తప్పింది. కానీ పార్టీలో, ప్రభుత్వంలో ముఖ్యనేతతో సమానంగా ప్రాధాన్యం ఉంటుందని అధిష్ఠానం హామీ ఇచ్చింది, రాష్ట్ర నేతలను ఆదేశించింది. మొదట్లో ఆయన ఉంటే తప్ప రాష్ట్ర ముఖ్యనేతలకు ఢిల్లీలో పెద్దల అపాయింట్‌మెంట్లు దొరికేవి కాదు. ప్రభుత్వ కార్యక్రమాలన్నింటిలో ఆయనకు ఒక కుర్చీ, ఫ్లెక్సీలో ఆయన ఫొటో కచ్చితంగా ఉండేది. ముఖ్యమంత్రిని మార్చుతారన్న ప్రచారం తెరమీదికి వచ్చిన ప్రతిసారి ఆయన పేరే వినిపించింది.

## నేనే రక్షించిన ఇకనైనా మంచిగ చేసుకో!

రాష్ట్రం నుంచి వెళ్లిన నివేదికను చూసి ఢిల్లీ పెద్దలు సదరు మంత్రిపై గుర్రుగా ఉన్నట్టు ముఖ్యనేతకు సమాచారం అందింది. దీంతో ఇటీవల ఆయన ఢిల్లీకి వెళ్లి రెండుమూడు రోజులు మకాం వేశారు. తిరిగి వచ్చిన తర్వాత సదరు మంత్రిని ప్రత్యేకంగా పిలిపించుకొని మాట్లాడినట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ఈ సందర్భంగా ఆయన శాఖలో జరిగిన అవినీతి వివరాలను అధిష్టానం వేర్వేరు మార్గాల ద్వారా తెప్పించుకున్నదని తెలిపారట. ముఖ్యంగా రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి ఆధారాలతో సహా సమగ్ర నివేదిక ఇచ్చారని చెప్పారట. బిల్లుల్లో కమీషన్ల ఆరోపణలతో ప్రభుత్వానికి పూరించలేనంత చెడ్డ పేరు వచ్చిందని ఢిల్లీ పెద్దలు ఆగ్రహంతో ఉన్నారని వివరించారట. తక్షణమే పర్సంటేజీలు ఆపేయాలని, అవసరమైతే మీ దగ్గరి నుంచి ఒక కీలక శాఖను తొలిగించాలని ఢిల్లీ పెద్దలు స్పష్టం చేసినట్టు ముఖ్యనేత వివరించారట. అయితే తానే ప్రతిపక్ష పార్టీలను బూచిగా చూపించి ఈసారికి రక్షించగలిగానని చెప్పుకొచ్చినట్టు సమాచారం. దీంతో ఒకసారి వార్నింగ్ ఇచ్చి వదిలేద్దామని ఢిల్లీ పెద్దలు నిర్ణయించారని, వార్నింగ్ ఇచ్చే బాధ్యతను కూడా తనపైనే మోపారని చెప్పారట. కాబట్టి ఇకపై అయినా మంచిగా చేసుకోవాలని ముఖ్యనేత సదరు మంత్రికి సూచించినట్టు చెప్పుకుంటున్నారు.

మరోసారి అవినీతి ఆరోపణలు వస్తే ఎవరమూ రక్షించలేమని, అక్కడ తాను చెప్పినా వినే పరిస్థితి లేదని హెచ్చరించినట్టు సమాచారం. దీంతో అధికార పార్టీలోని సీనియర్ కాంగ్రెస్ నేతలు ఆయనపై సానుభూతి చూపుతున్నట్టు తెలుస్తున్నది. పెద్ద సీటు కోసం పోటీ పడిన నేత ఇప్పుడు అదే నేత దయాదాక్షిణ్యాల మీద మంత్రిగా కొనసాగే దుస్థితికి దిగజారిపోయారని చర్చ జరుగుతున్నది. ముఖ్యనేత వ్యూహాత్మకంగా పన్నిన రాజకీయ ఉచ్చులో ఆయన పూర్తిగా కూరుకుపోయారని, భవిష్యత్తును నాశనం చేసుకున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి.



# దేవాదుల గోదావరి బేసిన్‌లోనే ఉన్నదా?

- బనకచర్ల ఎక్కడున్నది?
- ఏ బేసిన్ కిందకొస్తుంది?
- నల్లమల.. తెలంగాణనా? రాయలసీమనా?
- ఇవీ బనకచర్లపై ఎంపీల సమావేశంలో
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అడిగిన ప్రశ్నలు
- ప్రాజెక్టులపై అవగాహనారాహిత్యం తేటతెల్లం
- కనీస ప్రిపరేషన్ లేకుండానే కీలక సమావేశం
- రాష్ట్ర నదులు, ప్రాజెక్టులు, అడవులపై సీఎం
- అడిగిన ప్రశ్నలతో విస్తుపోయిన అధికారులు
- సోషల్ మీడియాలో విమర్శలు.. లైవ్ నిలిపివేత
- రేవంత్‌రెడ్డి నోట.. 'మా కాళేశ్వరం' మాట.!
- మా కాళేశ్వరానికి అడ్డం పడ్తున్నరంటూ వ్యాఖ్య

**హైదరాబాద్ జూన్ 19(సిద్దిపేట పవర్):**

దేవాదుల ప్రాజెక్టు గోదావరి బేసిన్‌లోనే ఉన్నదా? బనకచర్ల ఎక్కడున్నది? ఏ బేసిన్ పరిధిలోకి వస్తుంది? ఏ నదులను అనుసంధానిస్తున్నారు? నల్లమల ఎక్కడున్నది? ఏపీ కింద ఉన్నదా.. తెలంగాణ కింద ఉన్నదా? ఇవీ అఖిలపక్ష సమావేశంలో సాక్షాత్తు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అడిగిన ప్రశ్నలు. ఏపీ నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణకు జరిగే నష్టం, ఆ ప్రాజెక్టుకు సంబంధించిన ఇతర అంశాలపై చర్చించేందుకు రాష్ట్ర ప్రభుత్వం బుధవారం సచివాలయంలో అన్ని పార్టీల ఎంపీలతో సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్టుకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ప్రకటించారు.

అయితే, అసలు ఈ ప్రాజెక్టు ఎక్కడున్నదో, ఏ నదిపై నిర్మిస్తున్నారనే విషయంపై తన అవగాహనారాహిత్యాన్ని బయటపెట్టునేలా ప్రశ్నలు వేశారు. ఇంజినీర్లు, అధికారులు.. ఎంపీల బృందానికి బనకచర్లపై, రెండు రాష్ట్రాల్లోని పలు ప్రాజెక్టులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తున్న సమయంలో సీఎం రేవంత్ పలు ప్రశ్నలు వేశారు. 'బనకచర్ల ఏ బేసిన్‌పై (ఏ నదిపై) ఉన్నది?' అని ప్రశ్నించారు.

అంతటితో ఆగకుండా 'బనకచర్ల ప్రాజెక్టు లొకేషన్ ఎక్కడ?' అని ఆరా తీశారు. ఈ విధంగా సీఎం ప్రశ్నించడంతో అక్కడున్న అధికారులు, ఇంజినీర్లు, ఎంపీలు అవాక్కయ్యారు. లోలోపల నవ్వుకున్నారు. ఆ మీటింగ్ జరుగుతున్నదే బనకచర్ల అంశంపై! అలాంటిది ఆ ప్రాజెక్టు ఎక్కడున్నదో, ఏ నదిపై ఉన్నదో తెలియకుండా సీఎం మీటింగ్‌కు వచ్చారా అంటూ సోషల్ మీడియా విమర్శలతో హోరెత్తిపోయింది. దీంతో ఆగమేఘాలపై మీటింగ్ ప్రత్యక్ష ప్రసారాన్ని అధికారులు నిలిపివేయాల్సి వచ్చింది.

**ఒక్కసారైనా సమీక్షించారా?**

బనకచర్లపై అధికారులతో ఒక్కసారి కూడా సీఎం సమీక్షించలేదనే అంశం తాజా అఖిలపక్ష మీటింగ్‌లో ఆయన అడిగిన ప్రశ్నలతో తేటతెల్లమైందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. బనకచర్లపై కనీస అవగాహన లేని సీఎం రేవంత్‌రెడ్డి ఇక ఆ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ఏం పోరాటం చేస్తారు? ఏవిధంగా అడ్డుకుంటారు? అనే ప్రశ్నలను నీటిపారుదలరంగ నిపుణులు సంధిస్తున్నారు. ఇక ప్రజెంటేషన్ ఇస్తున్న అధికారి సైతం బనకచర్ల ప్రాజెక్టు ప్రకాశం జిల్లాలో ఉన్నదని చెప్పడంతో అంతా నివ్వెరపోయారు. నిజానికి, బనకచర్ల ప్రాజెక్టును ఏపీలోని కర్నూల్ జిల్లా నంద్యాల సమీపంలో అక్కడి ప్రభుత్వం నిర్మిస్తున్నది. ఈ ప్రాజెక్టు పెన్నా బేసిన్‌పై ఉన్నది. నీళ్లను తొలుత గోదావరి బేసిన్ నుంచి కృష్ణా బేసిన్‌కు, అక్కడినుంచి బనకచర్ల ద్వారా పెన్నా బేసిన్‌కు తరలించనున్నది.

**నల్లమల ఏపీనా? తెలంగాణనా?**

సీఎం రేవంత్‌రెడ్డికి ఏపీలో నిర్మిస్తున్న బనకచర్లపైనే కాదు.. తెలంగాణలో ఉన్న దేవాదుల ప్రాజెక్టుపైనా అవగాహన లేకపోవడం గమనార్హం. ప్రజెంటేషన్ సందర్భంగా 'దేవాదుల గోదావరి బేసిన్‌లోనే ఉన్నదా?' అంటూ సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. సీఎం ఆ ప్రశ్న అడగగానే సమావేశంలో ఉన్న పలువురు అధికారులు, ఎంపీలు ఆయన వైపు విస్మయంగా చూడటం గమనార్హం. సీఎం స్థాయిలో ఉండి రాష్ట్రంలోని ప్రాజెక్టు ఎక్కడున్నదో, ఏ నదిపై ఉన్నదో తెలియదా? అనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇక రేవంత్ పలు బహిరంగ సభల్లో ... 'నేను నల్లమల్ల అడవుల నుంచి వచ్చాను. క్రూర మృగాల మధ్య పెరిగాను' అని చెప్తుంటారు. కానీ, బుధవారంనాటి ప్రజెంటేషన్ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డికి అతి పెద్ద డౌట్ వచ్చింది. 'నల్లమల్ల ఏరియా తెలంగాణ కిందకు వస్తుందా? రాయలసీమ కిందకు వస్తుందా?' అని ప్రశ్నించారు.




**రేవంత్‌రెడ్డి నోట.. 'మా కాళేశ్వరం' మాట!**

ఎంపీల అఖిలపక్ష సమావేశం అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఏపీ ప్రభుత్వం గోదావరి నీళ్లను రాయలసీమకు తరలించుకుపోతూ.. తెలంగాణలోని 'మా సీతారామ ప్రాజెక్టుకు అడ్డంపడ్తరు. మా సమ్మక్కసాగర్‌కు అడ్డంపడ్తరు. మా కాళేశ్వరం ప్రాజెక్టుకు అడ్డంపడ్తరు' అని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ నోటి వెంట 'మా కాళేశ్వరం ప్రాజెక్టు' అనే మాట రావడం గమనార్హం.

అదేవిధంగా తమ ప్రభుత్వం వచ్చాక 'ఒక్క ప్రాజెక్టు అయినా ప్రారంభించింది ఉన్నదా?' అని ప్రశ్నించారు. అంటే ఏడాదిన్నర కాలంలో కాంగ్రెస్ సర్కారు ఒక్క ప్రాజెక్టు కూడా మొదలు పెట్టలేదనే అంశాన్ని సీఎం స్వయంగా ఒప్పుకున్నట్టయ్యింది. కొత్త ప్రాజెక్టులు కట్టేందుకు రూ.500 కోట్లు కూడా లేవని చెప్పారు. నిధులు లేకపోవడంతోనే ప్రాజెక్టులు పూర్తిచేయడం లేదని, కొత్త ప్రాజెక్టులు నిర్మించడం లేదని, అందుకే గోదావరి జలాలు కిందికి పోతున్నాయని తెలిపారు.

ఏపీ ప్రభుత్వం గతంలో జరిగిన ఒప్పందం ప్రకారం గోదావరి నీళ్లలో తమ వాటా 968 టీఎంసీల నీళ్లు వాడుకునేలా బ్లాంకెట్ ఎన్‌వోసీ ఇచ్చి ఆ తర్వాత మిగిలిన నీళ్లను వాడుకోవాలని చెప్పారు. ఏపీ సీఎం చంద్రబాబు కేంద్రంలో తన పలుకుబడితో బనకచర్లను పూర్తి చేయాలనుకుంటున్నారని, అయితే, కేంద్రం అండ ఉంటే.. అన్ని అనుమతులు వస్తాయనుకుంటే.. అది జరగదని వ్యాఖ్యానించారు. బనకచర్లపై కేంద్రంతో సంప్రదింపుల తర్వాత కూడా న్యాయం జరగకపోతే న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని స్పష్టంచేశారు.

**ఆంధ్ర ప్రజెంటేషనే..?**

ఇక ఇక్కడ ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చూస్తే అది ఇటీవల ఆంధ్రప్రదేశ్ మంత్రి ఇచ్చిన ప్రజెంటేషన్‌కు కాపీలా ఉన్నదన్న అభిప్రాయం వ్యక్తమవుతున్నది. కనీసం మన ప్రభుత్వం మన వాదనలకు బలం చేకూర్చేలా ప్రజెంటేషన్ కూడా తయారు చేయలేదా? అనే విమర్శలొస్తున్నాయి. ఏపీ మిగులు జలాలు వాడుకుంటే తప్పేంది అన్నట్టుగానే ప్రజెంటేషన్ కొనసాగిందన్న వ్యాఖ్యలు వినవస్తున్నాయి.

**ఘోష్ కమిషన్ లేఖ నిజమే: సీఎం**

కాళేశ్వరంపై క్యాబినెట్‌కు సంబంధించిన మినిట్స్‌ను ఇవ్వాలని ఘోష్ కమిషన్ ప్రభుత్వానికి లేఖ రాసిన విషయం వాస్తవమేనని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు క్యాబినెట్ అనుమతి లేదని వ్యాఖ్యానించారు. ఒక మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు ఆయన ఈ మేరకు సమాధానమిచ్చారు. అంచనాలు పెంచేందుకు మాత్రమే క్యాబినెట్‌కు వచ్చిందని పేర్కొన్నారు. ఈ నెల 30వ తేదీలోపు కమిషన్‌కు పూర్తి వివరాలను ప్రభు త్వం అందజేస్తుందని చెప్పారు.

# అబద్ధపు హమీలతో ఆగం చేసిండు

- వాసాలమర్రిలో ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం చుట్టిన మంత్రి పొంగులేటి
- మొదటి లబ్ధిదారు ఆగవ్వకు ఇంటి పట్టా, లక్ష రూపాయల చెక్కు అందజేత
- పర్యటనలో మంత్రితో పాటు స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు
- యాదాద్రి భువనగిరి జిల్లాలో కాంగ్రెస్ ప్రభుత్వ పథకం అమలు

**హైదరాబాద్ జూన్ 19(సిద్దిపేట పవర్):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ఈ రోజు యాదాద్రి భువనగిరి జిల్లాలో లాంఛనంగా ప్రారంభమైంది. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. గత ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దత్తత తీసుకున్న వాసాలమర్రి గ్రామంలో ఈ పథకానికి శ్రీకారం చుట్టడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

ఈ రోజు ఉదయం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వాసాలమర్రి గ్రామానికి చేరుకున్నారు. ఆయన వెంట భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యుడు బీర్ల ఐలయ్య, ఆలేరు శాసనసభ్యుడు అనిల్ కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించిన మంత్రి, స్థానికులతో ముచ్చటించారు.

అనంతరం, ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని మంత్రి పొంగులేటి అధికారికంగా ప్రారంభించారు. మొదటి లబ్ధిదారుగా ఎంపికైన ఆగవ్వ అనే మహిళకు ఇంటి స్థలం పట్టాతో పాటు లక్ష రూపాయల చెక్కును అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చే దిశగా ఈ పథకాన్ని అమలు చేస్తోందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. వాసాలమర్రి గ్రామంలో పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం స్థానికులలో హర్షాతిరేకాలు నింపింది. ఈ కార్యక్రమం ద్వారా అర్హులైన పేదలకు గృహ వసతి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అధికారులు తెలిపారు.




# యూకేకి బయల్దేరిన కేటీఆర్

- ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరంలో కీలక ఉపన్యాసం ఇవ్వనున్న కేటీఆర్
- తెలంగాణ ప్రగతిని వివరించనున్న వైనం
- పెట్టుబడులు, పారిశ్రామిక విధానాలపై చర్చ

**హైదరాబాద్ జూన్ 19(సిద్దిపేట పవర్):**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ ఉదయం బ్రిటన్ పర్యటనకు బయలుదేరి వెళ్లారు. ఇంగ్లండ్‌లోని ప్రఖ్యాత ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో రేపు, ఎల్లుండి జరగనున్న 'ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరం 2025' సదస్సులో ఆయన ముఖ్యవక్తగా పాల్గొని ప్రసంగించనున్నారు.

'భారత అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు' అనే ప్రధాన ఇతివృత్తంతో ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగనుంది. ఈ సందర్భంగా కేటీఆర్, గతంలో తెలంగాణ రాష్ట్రంలో అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడానికి తీసుకున్న చర్యలు, రాష్ట్ర అభివృద్ధి కోసం అమలు చేసిన పారిశ్రామిక విధానాలు, ప్రజా సేవలను మెరుగుపరచడంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఏ విధంగా ఉపయోగించుకున్నారనే అంశాలపై మాట్లాడతారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, అధ్యాపకులు, పారిశ్రామికవేత్తలు, విధాన నిర్ణేతలు పాల్గొనే ఈ సదస్సులో, సాంకేతికత ద్వారా భారతదేశం సుస్థిర అభివృద్ధిని ఎలా సాధించగలదనే విషయంపై విస్తృతంగా చర్చించనున్నారు. కేటీఆర్ తన పర్యటన ముగించుకుని ఈ నెల 24న హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు.



# భట్టి గారూ.. మీ ప్రాజెక్టులు కూలలేదా?!

- పెద్దవాగుకు గండి.. వట్టెం పంప్ హౌస్ ఇదివరకే మునక
- కూలిన సుంకిశాల.. ఎస్ఎల్‌బీసీలో ఎనిమిది మంది కార్మికుల మృతి
- నాగార్జునసాగర్, శ్రీశైలం ఇదే తరహా పరిస్థితులు
- మా ప్రాజెక్టులు చెక్కుచెదరలేదంటూ భట్టి ఇటీవల వ్యాఖ్యలు
- డిప్యూటీ సీఎంవి అబద్ధాలంటూ సోషల్ మీడియాలో ట్రోలింగ్

**హైదరాబాద్ జూన్ 19(సిద్దిపేట పవర్):**

'కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులు చూడండి.. ఏ ఒక్క ప్రాజెక్టు అయినా దెబ్బతిన్నదా.. ఇప్పటికీ చెక్కు చెదరకుండా ఉన్నాయి' అని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క వ్యాఖ్యానించారు. మంగళవారం ఆయన చేసిన వ్యాఖ్యలపై సోషల్‌మీడియాలో నెటిజన్లు ట్రోలింగ్‌కు దిగారు. 'కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాజెక్టులంటేనే కూలుడుకు కేరాఫ్ కదా.. మంత్రిగారూ' అంటూ కామెంట్లు పెడుతున్నారు. ఏయే ప్రాజెక్టులు కూలిపోయాయో ఉదహరిస్తూ మరీ విమర్శలు గుప్పిస్తున్నారు.

**పెద్దవాగుకు గండి**

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడాదిన్నరగా తెలంగాణలోని ప్రాజెక్టులను గాలికొదిలేసిందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలోని పెద్దవాగు ప్రాజెక్టుకు గండి పడింది. 16 గ్రామాలు ముంపునకు గురయ్యాయి. రూ.30కోట్ల మేరకు నష్టం వాటిల్లినట్టు అధికారులు అంచనా వేశారు.

**మునిగిన వట్టెం పంప్‌హౌజ్**

సమైక్య రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పదేండ్లపాటు పడావు పెట్టింది. స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ హయాంలోనే ప్రాజెక్టు పట్టాలెక్కింది. ప్రధాన పనులన్నీ పూర్తయ్యాయి. డిస్ట్రిబ్యూటరీ కాలువను తవ్వాల్సి ఉంది. కానీ కాంగ్రెస్ సర్కారు తట్టెడు మట్టి తీయలేదు. పర్యవేక్షణా చేపట్టలేదు. దీంతో నిరుడు వరదలతో వట్టెం పంప్‌హౌజ్ మునిగిపోయింది.

**ఎస్ఎల్‌బీసీలో కూలిన పైకప్పు**

ఎస్ఎల్‌బీసీ 43.93 కిలోమీటర్ల సొరంగం పనులను శ్రీశైలం ముఖద్వార, నల్లగొండ జిల్లా మన్యవారిపల్లె.. అలా రెండు వైపుల నుంచి ప్రారంభించారు. ఇన్‌లెట్‌లో 14 కిలోమీటర్ల వద్ద 8 మీటర్ల షియర్ జోన్ (వదులైన భూమి) ఉండి భారీ సీపేజీ వస్తున్నది. ప్రమాదకరమైన ఈ జోన్‌ను గతంలోనే గుర్తించారు. కానీ తగిన నివారణ చర్యలేవీ చేపట్టకుండా కాంగ్రెస్ ప్రభుత్వం హడావుడిగా పనులను నిర్వహించింది. దీంతో భారీ సీపేజీ రావడంతోపాటు సొరంగం కుప్పకూలిపోయింది. 8 మంది కార్మికులు మృతి చెందారు.

**శ్రీశైలం ఇలా.. నాగార్జునసాగర్ అలా!**

శ్రీశైలం ప్రాజెక్టును 1981లో కాంగ్రెస్ సర్కారు నిర్మించింది. 2009లో కృష్ణానదికి వచ్చిన భారీ వరదలతో ప్రాజెక్టు ప్లంజ్‌పూల్ వద్ద 150 అడుగుల గొయ్యి ఏర్పడింది. గేట్లు విరిగిపోయాయి. వరద బీభత్సం తగ్గడంతో ప్రాజెక్టుకు ఏమీకాలేదు. 2009లో వచ్చిన వరదలు నాగార్జునసాగర్‌కు తీరని నష్టాన్నే మిగిల్చాయి. స్పిల్‌వే డ్యామేజీ అయ్యింది. కాలువలకు గండ్లు పడ్డాయి. వీటన్నింటినీ నెటిజన్లు ఉదహరిస్తూ మంత్రి వ్యాఖ్యలకు కౌంటర్లు ఇస్తున్నారు.

**కూలిన సుంకిశాల**

నాగార్జునసాగర్ నుంచి హైదరాబాద్‌కు తాగునీటి సరఫరా చేపట్టిన సుంకిశాల పనులను కాంగ్రెస్ ప్రభుత్వం గాలికి వదిలేసింది. వరదపై సరైన అంచనా లేపోవడంతో.. అవుట్‌లెట్ గేట్ కొట్టుకుపోవడంతోపాటు, రిటైయినింగ్ వాల్ మొత్తం కూలిపోయింది. వందల కోట్ల నష్టం వాటిల్లింది.

**బనకచర్లపై సర్కారు పీపీటీ : ఎంపీలకు వివరించిన మంత్రి ఉత్తమ్**

ఏపీ నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకుంటామని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు గోదావరిబనకచర్ల ప్రాజెక్టుతో తెలంగాణ రైతుల ప్రయోజనాలు ఏ రకంగా దెబ్బ తింటున్నాయో తెలిపేందుకు అఖిలపక్ష ఎంపీలకు బుధవారం సచివాలయంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి, బీఆర్ఎస్ తరుపున వద్దిరాజు రవిచంద్ర, కాంగ్రెస్ నుంచి రేణుకాచౌదరి, అనిల్‌కుమార్‌యాదవ్, బలరాం నాయక్, రఘువీర్‌రెడ్డి,మల్లు రవి, వంశీకృష్ణ,సురేష్ షటార్, రామసహాయం రఘురాంరెడ్డి, బీజేపీ నుంచి డీకే అరుణ, రఘునందన్‌రావు, ఎంఐఎం నుంచి అసదుద్దీన్ ఓవైసీ పాల్గొన్నారు.



# హైదరాబాద్ మెట్రో విస్తరణకు అనుమతివ్వండి..

- హైదరాబాద్ మెట్రో రెండో దశకు అనుమతివ్వాలని కేంద్రానికి సీఎం విజ్ఞప్తి
- కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో రేవంత్ రెడ్డి భేటీ
- 76.4 కి.మీ. మేర మెట్రో ఫేజ్-2 ప్రతిపాదన
- రూ.24,269 కోట్ల ప్రాజెక్టు, కేంద్రంతో కలిసి చేపట్టేందుకు రాష్ట్రం సిద్ధం

**హైదరాబాద్ జూన్ 19(సిద్దిపేట పవర్):**

సవరించిన డీపీఆర్ సమర్పించామని కేంద్ర మంత్రికి వివరణ హైదరాబాద్ నగరంలో ప్రజా రవాణాను మరింత బలోపేతం చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో భేటీ అయ్యారు. హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు రెండో దశకు తక్షణమే అనుమతులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా సీఎం కేంద్ర మంత్రిని కోరారు.

వేగంగా విస్తరిస్తున్న హైదరాబాద్ నగర అవసరాలకు అనుగుణంగా 76.4 కిలోమీటర్ల మేర మెట్రో రెండో దశ నిర్మాణం చేపట్టాల్సిన ఆవశ్యకతను సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రికి కూలంకషంగా వివరించారు. సుమారు రూ.24,269 కోట్ల అంచనా వ్యయంతో కూడిన ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వంతో కలిసి ఉమ్మడిగా చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే నగరంలో ప్రయాణం వేగవంతం కావడమే కాకుండా, రోడ్లపై ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గుతుందని, తద్వారా సుస్థిరమైన అభివృద్ధికి మార్గం సుగమం అవుతుందని పేర్కొన్నారు.

పట్టణాభివృద్ధి శాఖ చేసిన సూచనల మేరకు మెట్రో రెండో దశ ప్రాజెక్టుకు సంబంధించి అవసరమైన మార్పులు చేర్పులతో కూడిన సవివరమైన ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను ఇప్పటికే సమర్పించిన విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్ నగరానికి మెట్రో రెండో దశ ప్రాముఖ్యతను పరిగణనలోకి తీసుకుని, ఈ ప్రాజెక్టుకు అవసరమైన ఇతర శాఖల నుంచి కూడా అనుమతులు త్వరితగతిన ఇప్పించాలని ఆయన కేంద్ర మంత్రికి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. ఈ భేటీలో మెట్రో విస్తరణ ఆవశ్యకత, ప్రయోజనాలపై సమగ్ర చర్చ జరిగినట్లు సమాచారం.

# బనకచర్లను అడ్డుకోండి..

- కేంద్ర జల్‌శక్తి మంత్రికి సీఎం రేవంత్, ఉత్తమ్ కుమార్ వినతి..
- తెలంగాణ ప్రయోజనాలకు విరుద్ధంగా బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదన..
- జీడబ్ల్యూడీటీ, రాష్ట్ర పునర్విభజన చట్టం ఉల్లంఘనలకు పాల్పడుతున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం..
- గోదావరిలో 1000, కృష్ణాలో 500 టీఎంసీల జలాల వినియోగానికి బ్లాంకెట్ ఎన్‌వోసీ ఇవ్వండి..
- తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడబోం: సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ జూన్ 19(సిద్దిపేట పవర్):**

రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రతిపాదించిన గోదావరిబనకచర్ల ప్రాజెక్టు ప్రీ ఫీజుబిలిటీ రిపోర్ట్‌ను తిరస్కరించాలని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో గోదావరి జల వివాదాల ట్రైబ్యునల్ 1980 (జీడబ్ల్యూడీటీ), ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం2014లకు విరుద్ధంగా ఏపీ ప్రభుత్వం వ్యహరిస్తోందని కేంద్ర మంత్రికి వారు తెలియజేశారు. ఢిల్లీలోని శ్రమ భవన్‌లో జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్, ఆ శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ, ఇతర ఉన్నతాధికారులతో ముఖ్యమత్రి ఏ.రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం సమావేశమయ్యారు. బనకచర్ల ప్రాజెక్టు అనుమతుల విషయంలో కేంద్ర ఆర్థిక శాఖ, పర్యావరణ శాఖ వ్యవహరిస్తున్న తీరుతో తెలంగాణ ప్రజలు, రైతుల్లో ఆందోళనలు నెలకొన్నాయని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. గోదావరి వరద జలాల ఆధారంగా బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదిస్తున్నట్లు ఏపీ చెబుతోందని.. జీడబ్ల్యూడీటీ 1980లో వరద జలాలు, మిగులు జలాల ప్రస్తావన లేదన్నారు. 2014 ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ఏ రాష్ట్రంలోనైనా నూతన ప్రాజెక్ట్ నిర్మించాలనుకుంటే ముందు ఆ నదీ యాజమాన్య బోర్డు, కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ), జల్‌శక్తి మంత్రి అధ్యక్షతన రాష్ట్రాల ముఖ్యమంత్రి సభ్యులుగా ఉండే ఎపెక్స్ కౌన్సిల్‌లో చర్చించి అనుమతి పొందాలని.. బనకచర్ల విషయంలో ఏపీ వీటన్నింటిని ఉల్లంఘిస్తోందని కేంద్ర మంత్రికి తెలియజేశారు.

బనకచర్లలో నిబంధనలు పాటించని ఆంధ్రప్రదేశ్ వరద జలాల ఆధారంగా ప్రాజెక్ట్ చేపడుతున్నామని చెబుతుండడం తీవ్ర అభ్యంతరకరమని జల్‌శక్తి మంత్రితో సీఎం పేర్కొన్నారు. ఈ విషయంలో కేంద్రం, జల్‌శక్తి మంత్రిత్వ శాఖ తక్షణమే జోక్యం చేసుకొని బనకచర్ల ప్రాజెక్ట్ ముందుకు సాగకుండా చూడాలని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార రెడ్డి రిక్వెస్ట్ చేశారు. సీడబ్ల్యూసీ పరిధిలోని సాంకేతిక సలహా మండలి నుంచి అనుమతులు పొందకుండానే వరద జలాల పేరుతో పోలవరం కింద పురుషోత్తపట్నం, వెంకటనగరం, పట్టిసీమ, చింతలపూడి ఎత్తిపోతల పథకాలను ఏపీ చేపట్టిందని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలియజేశారు. జీడబ్ల్యూడీటీ 1980 నిబంధనల ప్రకారం పోలవరం డిజైన్లు మార్పు చేసిందని, పర్యావరణ అనుమతులకు విరుద్ధంగా పనులు చేపడుతోందని.. తాము అభ్యంతరాలు లేవనెత్తినా పనులు మాత్రం కొనసాగిస్తూనే ఉందని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం వివరించారు.



జాతీయప్రాజెక్టులైన పోలవరం విషయంలో ఎటువంటి నిబంధనలు ఉల్లంఘించకుండా కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. గోదావరిలో వరద జలాలున్నాయని నిజంగా ఏపీ భావిస్తుంటే పోలవరంబనకచర్లకు బదులు కేంద్రం నిధులు ఇచ్చే ఇచ్చంపల్లినాగార్జున సాగర్ అనుసంధానం ద్వారా పెన్నా బేసిన్‌కు నీళ్లు తీసుకెళ్లే విషయంలో తాము సిద్ధమని కేంద్ర మంత్రికి సీఎం, రాష్ట్ర మంత్రి తెలిపారు. కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్ 2 తీర్పు త్వరగా వెలువడేలా చూడాలని కేంద్ర మంత్రికి సీఎం, రాష్ట్ర మంత్రి రిక్వెస్ట్ చేశారు. తెలంగాణ ప్రయోజనాల విషయంలో తాము ఎట్టిపరిస్థితుల్లోనూ రాజీపడబోమని, అన్ని వేదికల ద్వారా సమస్యలు సామరస్య పూర్వక పరిష్కారానికి ప్రయత్నిస్తామని సీఎం కేంద్ర మంత్రి పాటిల్ కు తెలియజేశారు. కేంద్ర స్పందన అనుకూలంగా లేకపోతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని కేంద్ర మంత్రికి సీఎం స్పష్టం చేశారు.

**తెలంగాణ పెట్టిన ప్రపోజల్స్...**

1500 టీఎంసీలకు వాడుకునేలా అనుమతులు ఇవ్వాలి. తెలంగాణకు గోదావరి నదిలో 1000 టీఎంసీలు, కృష్ణా నదిలో 500 టీఎంసీలు మొత్తంగా 1500 టీఎంసీల నీటి వినియోగానికి కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వ శాఖ, ఆంధ్రప్రదేశ్ నిరభ్యంతర పత్రం (ఎన్‌వోసీ) జారీ చేయాలని కోరింది. ఏపీకి వేగంగా అనుమతులు ఇచ్చి, తెలంగాణపై వివక్ష చూపడం సరికాదన్నారు. పాలమూరురంగారెడ్డి, సమ్మక్క సారక్క, తుమ్మిడిహెట్టి ప్రాజెక్టులకు నీటి కేటాయింపులతో పాటు అన్ని రకాల అనుమతులు వెంటనే మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం రిక్వెస్ట్ చేశారు.గంగా, యమునా నదుల ప్రక్షాళనకు నిధులిచ్చినట్లే మూసీ పునరుజ్జీవనానికి నిధులు కేటాయించాలని కోరారు.

# బూతులు తెలుసుకున్నంత సులువు కాదు.. బేసిన్‌ల గురించి తెలుసుకోవడం!

- బ్యాగుల మీద ఉన్న నాలెడ్జ్.. రేవంత్ రెడ్డికి బేసిన్ ల మీద లేదు..
- అఖిలపక్షం మీటింగ్ ను రాజకీయాలకు వేదికగా మార్చారు..

**హైదరాబాద్ జూన్ 19(సిద్దిపేట పవర్):**

తెలంగాణ భవన్ లో మీడియాతో మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ.. బ్యాగుల మీద నాలెడ్జి ఉన్న రేవంత్ రెడ్డికి బేసిన్ ల మీద లేదు అని ఆరోపించారు. ఈయనకు బేసిక్స్ తెలియదు.. బేసిన్స్ తెలియదు.. మన రాష్ట్ర పరువు పోయింది అని ఎద్దేవా చేశారు. అంతులేని అజ్ఞానంతో మాట్లాడుతున్నాడు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక, బనకచర్ల ఏ బేసిన్ లో ఉందని సీఎం అడుగుతున్నాడు.. అక్రమ ప్రాజెక్టులను అడ్డుకోండి అని అంటే ఆయనకు అర్థం కావట్లేదు.. అఖిలపక్షం మీటింగ్ ను రాజకీయాలకు వేదికగా మార్చారు అని మండిపడ్డారు. దేవాదుల ప్రాజెక్టుల ఎక్కడ కట్టారా కూడా తెలియదు.. బూతులు తెలుసుకున్నంత సులువు కాదు.. బేసిన్ ల గురించి తెలుసుకోవడం అనేది సీఎం తెలుసుకోవాలని సూచించారు. నల్లమల పులిబిడ్డ అని చెప్పే రేవంత్ రెడ్డికి.. అది ఆంధ్రనా, తెలంగాణ నా తెలియదు అని హరీశ్ రావు విమర్శించారు.

ఇక, నా ప్రెస్ మీట్ తర్వాతనే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాత తేదీలతో లేఖలు విడుదల చేస్తున్నారు అని హరీశ్ రావు పేర్కొన్నారు. నిన్న సీఎం మాట్లాడిన మాటలు బనకచర్లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లే ఉందన్నారు. గోదావరి



నుంచి 1000 టీఎంసీలు తీసుకోండి అని ఎలా చెబుతావు అని ప్రశ్నించారు. అసలు ముఖ్యమంత్రి సోయి ఉండి మాట్లాడుతున్నాడా.. బేసిక్ నాలెడ్జి కూడా లేకుండా మాట్లాడుతున్నావు అని మండిపడ్డారు. 2.10.2020లో కేంద్ర మంత్రికి కేసీఆర్ లేఖ రాశారు.. సముద్రంలో కలిసే 3000 టీఎంసీల నీళ్లలో 1950 టీఎంసీల నీళ్లు కావాలని ఆ లేఖ రాశారు అని తేల్చి చెప్పారు. కృష్ణానది పరివాహక ప్రాంతంలో పుట్టినవ్ అని చెప్తావ్.. కృష్ణానది గురించి కూడా తెలియదు అని సీరియస్ అయ్యారు. సీఎంని ఉరి తీయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలా మాట్లాడినందుకు ఉరి తీసినా తప్పు లేదు.. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ వాళ్లు తెలంగాణలో ప్రాజెక్టులు కట్టక పోవడంతోనే ఈ పరిస్థితి వచ్చింది అన్నారు. కృష్ణా ట్రిబ్యునల్ ముందు కేసీఆర్ పోరాటం చేశారు.. సెక్షన్ 3ని సాధించారు.. కేసీఆర్ జీవితం అంతా నీళ్ల కోసమే పోరాడారని హరీశ్ రావు తేల్చి చెప్పారు.

# మోదీ పాలన యే శ్రీరామ రక్ష

**మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్**



**చేర్యాల, జూన్ 19 (సిద్దిపేట పవర్)** ఈరోజు చేర్యాల పట్టణ కేంద్రంలో బిజెపి చేర్యాల మండల అధ్యక్షులు వడ్ల కొండ సంజీవులు గౌడ్ గారి ఆధ్వర్యంలో స్థానిక వీరభద్ర గార్డెన్లో గౌరవనీయులు పెద్దలు భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు బుర్ర నర్సయ్య గౌడ్ గారు పత్రికా సమావేశం నిర్వహించడం జరిగింది 75 సంవత్సరాలు పరిపాలన చేసిన కాంగ్రెస్ పార్టీ గురించి అదేవిధంగా పదకొండు సంవత్సరాలు మోడీ గారి పరిపాలన గురించి వివరించడం జరిగింది 75 సంవత్సరాల కాంగ్రెస్ పరిపాలనలో ప్రజలు ఎంతో ఇబ్బంది పడ్డారు దేశాన్ని విచ్చిన్నం చేసి వారి ఓటు బ్యాంకుకు మరియు రాజకీయ అవసరాలకు ఉపయోగించుకోవడం జరిగింది నరేంద్ర మోడీ గారి 11 సంవత్సరాల పరిపాలనలో దేశం ఎంతో పురోగతిని సాధించింది ప్రపంచ దేశాలు కూడా ఈరోజు భారతదేశాన్ని సన్నిత్యాన్ని కోరుకోవడం జరుగుతుంది ఒకప్పుడు విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న స్థాయి నుంచి ఈరోజు విదేశాలకు అన్ని రకాల వస్తువులను ఎగుమతి చేసే స్థాయికి భారతదేశం ఎదిగి ఉన్నదని అదేవిధంగా ఆర్థిక రంగంలో రక్షణ రంగంలో పేదరిక నిర్మూలన విషయంలో నరేంద్ర మోడీ గారు ఎన్నో సంస్కరణలు తేవడం జరిగింది. ఎన్నో సంవత్సరాల నుంచి భారతదేశంలో ఉన్న పరిష్కారం గాని సమస్యలను పరిష్కరించిన ఘనత మోడీ గారిది 37o ఆర్టికల్ గాని అదేవిధంగా అయోధ్య రామ మందిరం గాని అదేవిధంగా త్రిబుల్ తలాక్ అనే సున్నితమైన అంశాలను ఓటు బ్యాంకు రాజకీయాలకు దాపీయకుండా ప్రజల సంక్షేమం కొరకు ప్రజల మేలుకొరకు ఈ అంశాలను పరిష్కరించిన ఘనత నరేంద్ర మోడీ గారిది అదేవిధంగా దేశ రక్షణ విషయంలో అనేక సంస్కరణలు తెచ్చి దేశ సంస్కృతి దేశ భద్రత దేశంలో ఉన్న ప్రతి పౌరుని యొక్క తలసరి ఆదాయం పెంచే విధంగా ఎన్నో చట్టాలను తీసుకురావడం జరిగింది ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కర్క తిరుపతిరెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకలు మారని గారు జిల్లా ఉపాధ్యక్షులు బూరు సురేష్ గౌడ్ గారు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నర మహేందర్ రెడ్డి గారు సీనియర్ నాయకులు పోతుగంటి రామదాసు, ముచ్చంతుల సిద్ధారెడ్డి గారు, ముష్కర్ నరసింహులు, కాశెట్టి పాండు, మండల ప్రధాన కార్యదర్శి తౌట బాలరాజ్, బొమ్మగోని లింగం గౌడ్, దూళ్మిట్ట మండల అధ్యక్షులు కోడం యాదగిరి, నాయకులు దండాల బిక్షపతి రెడ్డి, ఎండి షాదుల్లా, మాచర్ల ప్రవీణ్ గౌడ్, ఉత్తం భానుచందర్ గౌడ్, పొన్నబోయిన అనిల్ కుమార్, చల్ల బాల్ రెడ్డి, బోదుగాం కృష్ణారెడ్డి, గంధాల సత్యనారాయణ, మారబోయిన మహేష్, యాసరేని లక్ష్మీపతి, రాపాక బుచ్చిరెడ్డి, మడికొండ శ్రీనివాస్ రావు, బయ్యారపు యాదగిరి ఫంగ సిద్ధి లింగం, కాలకుంట్ల మనీష్, బింగి శ్రీనివాస్ చేర్యాల సీనియర్ యువ నాయకులు, కొట్టే చంద్రమౌళి కురారం బాల నర్సయ్య, నిమ్మ లక్ష్మారెడ్డి, కొయ్యడ నవీన్, ఎక్కల దేవి శ్రీనివాస్, సందీప్ తదితరులు పాల్గొన్నారు

# ఇంగ్లీష్ మాట్లాడే వారికి త్వరలో సిగ్గుపడే రోజులు


- త్వరలో ఇంగ్లీష్ మాట్లాడే వారు సిగ్గుపడుతారు..
- భారతదేశ భాషా వారసత్వాన్ని తిరిగి పొందాల్సిన సమయం వచ్చింది..
- మన దేశ భాషలు మన సంస్కృతికి రత్నాలు ..
- భారతీయ భాషలపై అమిత్ షా కీలక వ్యాఖ్యలు..

**నేషనల్‌బ్యూరో జూన్ 19(సిద్దిపేట పవర్):**

భారతీయ భాషలు దేశ గుర్తింపుకు ఆత్మవంటివని కేంద్ర హోంమంత్రి అమిత్ షా గురువారం అన్నారు. భారతదేశ భాషా వారసత్వాన్ని తిరిగి పొంది, మాతృభాషల పట్ల గర్వంతో ప్రపంచానికి నాయకత్వం వహించాల్సిన సమయం వచ్చిందన్నారు. మాజీ సివిల్ సర్వెంట్ ఐఏఎస్ అశుతోష్ అగ్నిహోత్రి రచించిన 'మెయిన్ బూంద్ స్వయం, ఖుద్ సాగర్ హూన్' పుస్తకావిష్కరణ కార్యక్రమంలో మాట్లాడుతూ అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేశారు.

"ఈ దేశంలో, ఇంగ్లీష్ మాట్లాడేవారు త్వరలోనే సిగ్గుపడతారు . అటువంటి సమాజం ఏర్పడటం ఎంతో దూరంలో లేదు. దృఢ సంకల్పం ఉన్నవారు మాత్రమే మార్పు తీసుకురాగలరు. మన దేశ భాషలు మన సంస్కృతికి రత్నాలు అని నేను నమ్ముతున్నాను. మన భాషలు లేకుంటే, మనం నిజంగా భారతీయులుగా ఉండటం మానేస్తాము." అని అమిత్ షా అన్నారు.

"మన దేశాన్ని, మన సంస్కృతిని, మన చరిత్రను, మన మతాన్ని అర్థం చేసుకోవడానికి, ఏ విదేశీ భాష కూడా సరిపోదు. పూర్తి భారతదేశ ఆలోచనను విదేశీ భాషల ద్వారా ఊహించలేము. ఈ యుద్ధం ఎంత కష్టమో నాకు పూర్తిగా తెలుసు, కానీ భారత సమాజం దానిని గెలుస్తుందని కూడా నాకు పూర్తిగా నమ్మకం ఉంది. మరోసారి, ఆత్మగౌరవంతో, మన దేశాన్ని మన స్వంత భాషలలో నడుపుతాము, ప్రపం



చాన్ని కూడా నడిపిస్తాము" అని అన్నారు.

"ప్రధాని మోడీ అమృత కాలం కోసం 'పంచ్ ప్రాణ్' (ఐదు ప్రతిజ్ఞలు) కు పునాది వేశారు. అభివృద్ధి చెందిన భారతదేశం యొక్క లక్ష్యాన్ని సాధించడం, బానిసత్వం యొక్క ప్రతి జాడను వదిలించుకోవడం, మన వారసత్వం పట్ల గర్వపడటం, ఐక్యత మరియు సంఘీభావానికి కట్టుబడి ఉండటం, ప్రతి పౌరుడిలో విధి స్ఫూర్తిని రగిలించడం – ఈ ఐదు ప్రతిజ్ఞలు 130 కోట్ల మంది ప్రజల సంకల్పంగా మారాయి. అందుకే 2047 నాటికి మనం శిఖరాగ్రంలో ఉంటాం, ఈ ప్రయాణంలో మన భాషలు ప్రధాన పాత్ర పోషిస్తాయి" అని చెప్పారు.

మాజీ ఐఏఎస్ అశుతోష్ అగ్నిహోత్రి రాసిన పుస్తకం గురించి మాట్లాడుతూ.. పరిపాలన అధికారుల శిక్షణలో మార్పు అవసరమని కేంద్ర హోం మంత్రి చెప్పారు. ఏదైనా పాలకుడు లేదా నిర్వాహకుడు సానుభూతి లేకుండా పాలిస్తే, వారు పాలన యొక్క నిజమైన లక్ష్యాన్ని సాధించలేరని అన్నారు. మన దేశం కటిక చీకటిలో ఉన్నప్పుడు కూడా మన సాహిత్యం, మన మతం, స్వేచ్ఛ, సంస్కృతి దీపాలను వెలిగించిందని అన్నారు. సాహిత్య మన సమాజానికి ఆత్మ అని కేంద్ర హోంమంత్రి చెప్పారు.

# సిట్ కీలక నిర్ణయం..

## ప్రభాకర్ రావు అరెస్ట్‌కు రంగం సిద్ధం..!

- త్వరలో సుప్రీంకోర్టును ఆశ్రయించనున్న పోలీసులు
- ప్రభాకర్ రావు విచారణకు సహకరించడం లేదని సుప్రీం కోర్టుకు సిట్
- ప్రభాకర్ రావుకు ఇచ్చిన రిలీఫ్ రద్దు చేయాలని కోరనున్న సిట్

**హైదరాబాద్ జూన్ 19(సిద్దిపేట పవర్):**

ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ పోలీసుల కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు ఈ కేసులో మూడు విడతలుగా మాజీ ఇంటెలిజెన్స్ అధికారితో పాటు ఓఎస్డీగా పనిచేసిన ప్రభాకర్ రావును విచారించిన సిట్, ఆయన నుంచి పూర్తి స్థాయిలో సహకారం లభించడంలేదని అభిప్రాయపడుతోంది. ఈ నేపథ్యంలో ప్రభాకర్ రావుకు దక్కిన రిలీఫ్‌ను రద్దు చేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయాలని సిట్ యోచిస్తోంది. ఇప్పటికే ఆయనపై విచారణలో ఎదురవుతున్న ఇబ్బందుల నేపథ్యంలో, విచారణను మరింత వేగవంతం చేయాలన్న ఉద్దేశంతో ఈ చర్యలు తీసుకోవాలని నిర్ణయించిందని సమాచారం.

ఇక మరోవైపు ప్రభాకర్ రావును కస్టడీలోకి తీసుకుని విచారించేందుకు కూడా సిట్ సన్నాహాలు చేస్తోంది. దీనిలో భాగంగా నాంపల్లి కోర్టులో ప్రత్యేక పిటిషన్ వేయనున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఇప్పటికే మూడు సార్లు విచారణకు హాజరైన ప్రభాకర్ రావు, అనేక ప్రశ్నలకు "తనకు తెలియదు" అనే సమాధానాలు ఇస్తూ కీలక సమాచారం ఇవ్వకుండా తప్పించుకుంటున్నారని అధికారులు భావిస్తున్నారు.

విచారణలో ప్రభాకర్ రావు కొంతమంది సీనియర్ అధికారుల పేర్లను ప్రస్తావించడంతో, సిట్ ఇప్పటికే రివ్యూ కమిటీ సభ్యులైన డీజీపీ జితేందర్, మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ అనిల్ కుమార్లను విచారించి, వారి స్టేట్‌మెంట్లను రికార్డ్ చేసింది. ఈ వివరాలు ప్రభాకర్ విచారణలో కీలక ఆధారాలుగా ఉపయోగపడే అవకాశం ఉంది. ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు కీలక దశకు చేరిన వేళ, సిట్ తీసుకుంటున్న చర్యలపై ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది.

# నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా

- కాంగ్రెస్ కు దమ్ముంటే రిపోర్ట్ వచ్చాక చర్యలు తీసుకోవాలి
- ఈ ప్రాజెక్టుకు కేబినెట్ ఆమోదం లేకుండా ఉంటదా?
- చిన్న నిర్ణయమైనా కేబినెట్ లో పెట్టాలని కేసీఆర్ అన్నారు
- పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్లు రాష్ట్రం స్థితి
- ఇది గూడు కూల్చే సర్కార్
- ఎంపీ ఈటల రాజేందర్

**హైదరాబాద్ జూన్ 19(సిద్దిపేట పవర్):**


కాళేశ్వరం కమిషన్ నివేదికను రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తుందన్న నమ్మకం తనకు లేదని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి దమ్ముంటే రిపోర్ట్ వచ్చాక చర్యలు తీసుకోవాలని సూచించారు. సికింద్రాబాద్ లో ఆయన గురువారం మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం అవినీతిపై రాష్ట్ర ప్రభుత్వం సీబీఐ విచారణ కోరాలని డిమాండ్ చేశారు. అన్నింటికంటే ముందు డ్యామేజ్ అయిన మేడిగడ్డను రిపేర్ చేసి ప్రజలకు నీరు అందించాలన్నారు. ప్రాజెక్టులకు బీజేపీ వ్యతిరేకం కాదని, ప్రాజెక్టులను ఏటీఎంగా మార్చుకుని దోచుకోవడానికి తాము వ్యతిరేకమని స్పష్టంచేశారు. కాళేశ్వరం వంటి పెద్ద ప్రాజెక్టుకి కేబినెట్ ఆమోదం లేకుండా ఉంటుందా? అని ఈటల ప్రశ్నించారు. డిపార్ట్ మెంట్లలో ఏ చిన్న నిర్ణయమైనా కేబినెట్ లో పెట్టండని కేసీఆర్ అన్నారని ఆయన గుర్తుచేశారు. ఈ మాట నిజం కాదని నిరూపిస్తే తాను రాజకీయాల నుంచి తప్పుకుంటానని రాజేందర్ సవాల్ చేశారు. కాంగ్రెస్ జలయజ్ఞం నుంచే ప్రాణహిత



చేవెళ్ల ప్రాజెక్టు వచ్చిందని, ప్రాణహిత చేవెళ్లలో కొత్తగా వచ్చి చేరినవి మూడే అని.., అవి అన్నారం, సుందిళ్ల, మేడిగడ్డ అని ఈటల వివరించారు. ఇకపోతే.. పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్టు రాష్ట్రం తీరు మారిందన్నారు. అధికారంలో ఉన్నది గూడు కట్టించే ప్రభుత్వం కాదని, ఇది గూడు కుల గొట్టే సర్కారు అంటూ ఈటల విమర్శలు చేశారు. హైడ్రా పేరుతో పేద ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. తనవంతుగా ఏడాదిగా మల్కాజ్ గిరిలో ప్రజలకు పిలిస్తే పలికి అండగా ఉన్నానని చెప్పుకొచ్చారు. ఈనెల 22న ఇంపీరియల్ గార్డెన్ లో భారీగా వికసిత్ సంకల్ప సభను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ముఖ్య అతిథులుగా కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ హాజరవుతారని, ఇన్ చార్జీ సునీల్ బన్సల్ తో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొంటారని ఈటల వివరించారు. మోడీ 11 ఏండ్ల పాలన, ఏడాదిగా మల్కాజ్ గిరి ఎంపీగా తన పాత్రపై 22న భారీ సభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. శుక్రవారం నుంచి మోడీ 11 ఏండ్ల పాలనతో పాటు, తన ఏడాది పాలనపైనా ఎగ్జిబిషన్ చేపడుతున్నట్లు చెప్పారు.

# నర్మెట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీనీ సందర్శించిన కేంద్ర బృందం

**నంగునూరు జూన్ 19 (సిద్దిపేట పవర్)** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం మైసంపల్లి గ్రామంలో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి ఆయిల్ పామ్ తోటను కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ సందర్శించింది. అనంతరం నర్మెట్ట ఫ్యాక్టరీలో జరుగుతున్న నిర్మాణ పనులను కేంద్ర బృందం పరిశీలించి పనుల పురోగతి తెలుసుకున్నారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ అత్యంత ఆధునిక టెక్నాలజీ తో నిర్మిస్తున్నారని, రైతులకి ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ ఫ్యాక్టరీ భారత్ దేశంలోనే అత్యంత పెద్దదని ఫ్యాక్టరీ నిర్మాణం అద్భుతంగా ఉందని వారు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అగ్రికల్చర్ మినిస్ట్రి అసిస్టెంట్ కమిషనర్ (ఆయిల్ పామ్) కృష్ణకాంత్ దుబ్బే, ఆయిల్ ఫెడ్ జనరల్ మేనేజర్ సుధాకర్ రెడ్డి, ఫ్యాక్టరీ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, డిహెచ్ఓ సువర్ణ, ఆయిల్ ఫెడ్ డిస్ట్రిక్ట్ మెనేజర్ భాస్కర్ రెడ్డి, హార్టికల్చర్ ఆఫీసర్ బాలాజీ, ఫీల్డ్ ఆఫీసర్ నితీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.






## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందచేత

- **మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందచేత**
- **BRR ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి**

**కొమురవెల్లి, జూన్ 19 ( సిద్దిపేట పవర్)** కొమరవెల్లి మండలంలోని ఐనాపూర్ గ్రామానికి చెందిన సబ్బని యాదవ్వ ఈ రోజు అనారోగ్యంతో మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న BRR ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం 5000/ రూ అందించి, భరోసా కల్పించారు. ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ BRR ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమంలో కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూడిక్యాల శ్రీనివాస్ భూమలింగం ,పచ్చిమడ్ల స్వామి గౌడ్ శ్రీనివాసు ,లష్మినారాయణ ,బాల మోహన్ తదితరులు పాల్గొన్నారు



## కెనాల్పై కల్వర్ట్ నిర్మించాలని వినతి

**దుబ్బాక సిద్దిపేట పవర్, న్యూస్ జూన్ 19** ుబ్బాక మండలం కమ్మర్పల్లి గ్రామం మీదుగా వెళ్తాన్న మల్లన్న సాగర్ 4ఎల్ డిస్ట్రిబ్యూటరి ప్రధాన కాల్వపై కల్వర్ట్ నిర్మించాలని కోరుతూ గురువారం పెద్దచీకోడు మాజీ ఎంపీటీసీ లచ్చమ్మగారి రాంరెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్థులు సిద్దిపేటలోని ఇరిగేషన్ ఈఈ వేణు బాబుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ మాట్లాడుతూ గ్రామం మీదుగా వెళ్లోన్న మల్లన్న సాగర్ 4ఎల్ డిస్ట్రిబ్యూటరీ కాల్వపై కల్వర్టును నిర్మించకుండా అసంపూర్తిగా వదిలేశారని, ఫలితంగా రైతుల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. ప్రతి రోజు వందలాది మంది రైతులు, పశువులు, గొర్రెలు, మేకలు కెనాల్ మీదుగా వ్యవసాయ పోలాలకు వచ్చి పోతుంటారని పేర్కొన్నారు. రైతుల రాకపోకల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని కెనాలపై కల్వర్టును నిర్మించాలని విజ్ఞప్తి చేయడంతో ఈఈ సానుకూలంగా స్పందించాని తెలిపారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో మాజీ వార్డు సభ్యులు పంబాల రమేశ్, గ్రామస్తులు దారబోయిన అంజనేయులు, వనమ పోచయ్య తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత పాఠ్యపుస్తకలు పంపిణి చేసిన ప్రిన్సిపాల్ రాజన్న నాయక్

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం** :ప్రభుత్వ జూనియర్ కళాశాల జగదేవపూర్ లో 202526 విద్యా సంవత్సరానికి నూతనంగా ప్రవేశం పొందిన మొదటి సంవత్సరం విద్యార్థులను అభినందిస్తూ ప్రిన్సిపాల్ బానోతు రాజన్న కళాశాల అధ్యాపక బృందం చేతుల మీదుగా ఉచిత పాఠ్య పుస్తకాలు అందించడం జరిగింది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రభుత్వ జూనియర్ కళాశాల జగదేవపూర్ లో అడ్మిషన్ పొందుటకు ఇంకా అవకాశం కలదని వసతులతో అనుభవజ్ఞులైన అధ్యాపకులచే కళాశాలలో ఎంపీసీ బైపీసీ,ఎంఈ సి సి,ఈ సి హె చ్ సి,విఓ సి ఇంగ్లీషు తెలుగు,టీ/ఎం కలవు బడుగు బలహీన వర్గాల కోసం తెలంగాణ ప్రభుత్వం ఇంటర్ విద్య ను పూర్తిగా ఉచితంగా అందించడమే కాకుండా ఉచిత పాఠ్యపుస్తకాలు స్కాలర్షిప్ మొదలగు సౌకర్యాలను కల్పిస్తుంది పరిస్థితుల దృష్ట్యా కొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లలను టెన్త్ క్లాస్ వరకే చదివిస్తున్నారని అలాంటి వారు ప్రభుత్వ కళాశాలలో చేర్పించి ఉచితంగా ఇంటర్మీడియట్ అందించాలని ప్రభుత్వ జూనియర్ ప్రిన్సిపాల్ తెలియజేశారు.



## కన్నుల పండుగగా బోనాల పండుగ

**ఆకునూరు లో ప్రారంభమైన బోనాలు..**

**చేర్యాల, జూన్ 19 (సిద్దిపేట పవర్)**

చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలో ఈరోజు బోనాల పండుగ ఘనంగా ప్రారంభమైనది..ప్రతి ఏటా మృగశిర లో బోనాలు చేయడం ఈ గ్రామ ఆనవాయితీ, ఆడపడుచులందరూ భక్తిశ్రద్ధలతో బోనమెత్తుకొని అమ్మవారికి సమర్పించి వారి మొక్కులు చెల్లించుకున్నారు..శివసత్తుల శిగాల మధ్య, డప్పు సప్పుల మధ్య ఊరు అంత అమ్మవార్ల నామస్మరణ తో మార్మోగిపోయింది..ఇందులో మాజీ జడ్పీటీసీ ఉల్లెంగల పద్మ ఏకానందం, మరియు గ్రామ మహిళలు పాల్గొన్నారు..



# కాంగ్రెస్ పార్టీలో శకునిలా మారిన మైనంపల్లి హన్మంతరావు





- **మల్కాజిగిరిలో చెల్లని రూపాయి గజ్వేల్ లో చెల్లుతుందా...?**
- **ఎంపీ ఎన్నికల్లో గజ్వేల్ లో కాంగ్రెస్ కు పెరిగిన ఓట్లు**
- **మెదక్ లో తగ్గడానికి కారణమేమిటి...?**
- **సిద్దిపేట జిల్లాలో గ్రూపులను ప్రోత్సహిస్తున్న మైనంపల్లి.**
- **మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డికి వ్యతిరేకంగా దుష్ప్రచారం సహించేది లేదు.**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :** కాంగ్రెస్ పార్టీలో మైనంపల్లి హన్మంతరావు శకునిలా మారి గ్రూపు రాజకీయాలు ప్రోత్సహిస్తూ పార్టీని భ్రష్టు పట్టిస్తున్నట్లు గజ్వేల్, కొండపాక వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్లు నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విజయ మోహన్, వైస్ చైర్మన్లు సర్దార్ ఖాన్, ప్రభాకర్ గుప్త, పరశురాం తదితరులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ గజ్వేల్ తో పాటు సిద్దిపేట జిల్లాలో గ్రూపు రాజకీయాలకు కేంద్ర బిందువుగా మారి నామినేటెడ్ పోస్టుల భర్తీకి అడ్డం పడుతున్నట్లు ఆరోపించారు. పార్టీ బలోపేతానికి కష్టపడిన కార్యకర్తలను కాకుండా కొందరిని ప్రోత్సహిస్తూ కోటరీ ఏర్పాటు చేసుకున్నట్లు విమర్శించారు. ముఖ్యంగా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డికి వ్యతిరేకంగా దుష్ప్రచారం చేయడం తగదని నిలదీస్తూ, మల్కాజిగిరిలో చెల్లని రూపాయి ఇక్కడ ఎలా చెల్లుతుందని నిలదీశారు.అదేవిధంగా ఎంపీ ఎన్నికల్లో గజ్వేల్ నియోజకవర్గంలో 32971 ఓట్లు పెరగగా మెదక్ లో కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉన్నచోట 31538 ఓట్లు ఎందుకు తగ్గాయో...? ఆయన చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే తన నియోజకవర్గం మల్కాజ్గిరిలో కూడా మూడో స్థానానికి పడిపోయినట్లు గుర్తు చేశారు. భూస్వామి కుటుంబం నుండి వచ్చిన తూంకుంట నర్సారెడ్డి రాజకీయాల్లో ఆస్తులు, 100కు పైగా వ్యవసాయ పొలాలు కోల్పోగా, గజ్వేల్ లో కెసిఆర్ ను ఎదుర్కొంటూ ప్రతిక్షణం కార్యకర్తలకు అండగా ఉంటున్న ఆయనను టార్గెట్ చేస్తుండడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఉమ్మడి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు పెద్దన్నలా వ్యవహరించాల్సిన మైనంపల్లి హన్మంతరావు కొంతమందిని వెంటేసుకుని తిరుగుతూ తన పరువు తీసుకుంటున్నట్లు ఎద్దేవా చేశారు. బ్లాక్ మెయిల్ రాజకీయాలు కాకుండా స్వచ్ఛమైన రాజకీయం చేస్తే తాము ప్రోత్సహించే వారమని, కానీ ఆయనలో ఒక విధమైన అహంకారం, పెత్తందారి పోకడ కనిపిస్తుందని అన్నారు. కాగా నర్సారెడ్డితో పాటు ఇక్కడి కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు సొంత డబ్బు ఖర్చుపెట్టి పార్టీ పటిష్టతకు కృషి చేస్తుండగా, తమపై పగబట్టిన ఆయన పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు. సిద్దిపేట జిల్లాలో కాంగ్రెస్ ప్రతిష్ట పెంచాల్సిన ఆయన అందుకు భిన్నంగా వ్యవహరిస్తూ పార్టీని చేజేతులా భూస్థాపితం చేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పార్టీ అభివృద్ధికి కలసివస్తే సహకరిస్తామని, అందుకు భిన్నంగా వ్యవహరిస్తూ అడ్డంకిగా మారితే ఆయన వ్యవహరిస్తున్న తీరును అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామని పేర్కొంటూ తాము నామినేటెడ్ పదవుల కోసం ఎవ్వరికి నయా పైసా ఇవ్వలేదని వారు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో వర్గల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సందీప్ రెడ్డి మార్క్కూక్ మండల అధ్యక్షులు కనకయ్య జగదేవపూర్ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి గజ్వేల్ పట్టణ అధ్యక్షులు మొనగారి రాజు ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ సీనియర్ నాయకులు సాజిద్ బేగ్ రవీందర్ గుప్తా కుకునూరు పల్లి రవి గుంటుకు శీను గాడిపల్లి శీను జంగం రమేష్ గౌడ్ అజ్గర్ జింక మల్లేశం ఉదెం శ్రీనివాస్ రెడ్డి కన్నా యాదవ్ అరుణ్ బాలు అంజాత్ తోపాటు భారీ సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

- **ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్ల, బ్రేడ్స్ పంపిణి**
- **ఆయురారోగ్యాలతో పది కాలాల పాటు క్షేమంగా ఉండాలని రేణుక ఎల్లమ్మ ఆలయం లో పూజలు**
- **రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీ నీ ప్రధానినీ చేయడమే కార్యకర్తల లక్ష్యం**
- **కాంగ్రెస్ తోనే దేశ అభివృద్ధి సాధ్యం**
- **కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మీసం .మహేందర్ యాదవ్**

**చిన్నకోడూర్ , జూన్ 19(సిద్దిపేట పవర్):** మండల కేంద్రంలోని ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. లోక్ సభ ప్రతిపక్ష నేత, భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీసం.మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని కార్యకర్తల తో కలిసి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు. బ్రెడ్స్ పంపిణీ చేశారు అంతేకాకుండా భారత్ జోడో పేరుతో దేశ చరిత్రలోనే ఏ నాయకుడు చేయని విధంగా కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేసి ప్రజల కష్టసుఖాలు తెలుసుకున్న నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు.పదికాలాలపాటు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని స్థానిక రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ తోనే సబ్బండ వర్గాల మేలు జరుగుతుందని అందుకోసం రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కంకణ బద్ధులై పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చందబోయిన పరశురాములు యాదవ్, జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ పొన్నల .రాజేష్ ,మండల ఎస్సీ సెల్ కన్వీనర్ కొమ్ము .ప్రశాంత్ ,జిల్లా కిసాన్ సెల్ కార్యదర్శి పాకాల .భూపతి రెడ్డి, యూత్ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఉడుత .ప్రశాంత్ యాదవ్ ,మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉడుత జయంత్, ఎస్సీ సెల్ మాజీ మండల అధ్యక్షులు నమూనా వినోద్, మాజీ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్ నాయకులు మంద శ్రీకాంత్ ,హరిబాబు, కనకయ్య, మీసం రాకేష్, గొట్టిపర్తి చందు విజ్జంకి అనిల్, నక్క రాజు, తిరుపతి రెడ్డి, నరేష్, మెట్ల అజయ్, సంపత్ యాదవ్, మోహన్, మనోహర్, రమేష్, జగన్ తదితరులు పాల్గొన్నారు.





## ఎరువుల దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు

**జిల్లా వ్యవసాయ అధికారి టి. రాధిక**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :** జగదేవపూర్ మండలంలోని జగదేవపూర్ మునిగడప గ్రామాలలోని పలు ఎరువులు దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారిని టి. రాధిక ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ పాస్ మిషన్ లోని ఎరువుల నిల్వలు భౌతిక నిల్వలు సమానంగా ఉన్నాయా లేదా అని సరి చూశారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ జిల్లాలో 3300 ఎం టి యూరియా 4600 ఎం టీ ల ఇతర ఎరువులు తగినంతగా అందుబాటులో ఉన్నాయని రైతులు ఆందోళన పడనవసరం లేదని అన్నారు. నెలవారీగా యూరియాను జిల్లాకు కేటాయింపులు ప్రకారం వస్తుందని అన్నారు. ఎరువుల డీలర్లు అందరూ ఈపాస్ మిషన్ ద్వారానే ఎరువుల అమ్మకాలు చేపట్టాలని గరిష్ట చిల్లర ధర కన్నా ఎక్కువకు అమ్మ రాదని అన్నారు. ఎవరైనా డీలర్లు ఎక్కువ ధర కు అమ్మినట్లయితే సంబంధిత మండల వ్యవసాయ అధికారులకు తెలియజేయాలన్నారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే జిల్లాలో సరిపడా పత్తి వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు.ఆమె వెంట మండల వ్యవసాయ అధికారి యు వసంతరావు పాల్గొన్నారు.

## కిడ్నీ వ్యాధితో వ్యక్తి మృతి..

**ఆర్థిక సాయంతో కుటుంబాన్ని ఆదుకున్న మిత్ర బృందం**

సిద్ధిపేట జిల్లా పుల్లూరు గ్రామానికి చెందిన రామగళ్ళ భగవాన్ నిరుపేద కుటుంబం అందులో వారికి రెండు కిడ్నీలు ఫెయిల్యూర్ కావడంతో గత 15 సంవత్సరాల నుండి డయాలసిస్ చేయించుకుంటూ గత కొన్ని రోజుల నుండి బాడీ సహకరించకపోవడంతో బుధవారం మృతి చెందడం జరిగింది. వాట్సప్ గ్రూపులలో భగవాన్ మృతి చెందిన వార్త రావడంతో తన తోటి తొగుట సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో 2007 2009 ఇంటర్మీడియట్ చదువుకున్న మిత్రులకు తెలవగానే తోటి మిత్రులు తీవ్ర దిబ్బందికి లోనయ్యారు. వెంటనే మిత్రుని సొంత గ్రామానికి హుటా హుటిన వెళ్లి అంతక్రియలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు స్నేహితులు మాట్లాడుతూ... ఈ లోకంలో స్నేహానికి మించిన బంధం మరొకటిలేదని అందరితో మమేకమై కలివిడిగా కష్టసుఖాలను పాలుపంచుకునే ఆప్త మిత్రుడు దూరమవ్వడం చాలా బాధాకరమని భౌతికంగా మా మధ్య లేకపోయినా అతని భావాలు మాపై చూపించిన ఆధారాభిమానాలు ఏనాటికి చెరగని స్మృతులుగా మా మధ్య మెదలాడుతూనే ఉంటాయని చెప్పారు. మిత్రునికి కి ఇంత చిన్న వయసులో రెండు



కిడ్నీలు ఫెయిల్యూర్ కావడంతో మేము ఎంతో బాధపడ్డాం. గత 15 సంవత్సరాల నుండి డయాలసిస్ చేయించుకుంటూ ఉండేవారు కానీ ఇప్పుడు మిత్రుడు లేడు అనేది మేము జర్నించుకోలేకపోతున్నాం అని అన్నారు. మిత్రులు చలించిపోయి వాట్సాప్ వేదికగా ఒకరి కొకరు చర్చించుకుని ఎలాగైనా స్నేహితుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించుకుని చేయి చేయి కలిపి చేతనైనంత ఆర్థిక సాయాన్ని చేయాలని నిర్ణయించుకొని జమచేసి, జమ చేసిన 13 వేల రూపాయలను కుటుంబ సభ్యులకు అందజేసి వారి ఓదార్చడం జరిగింది. ఆ భగవంతుడు వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరుకోవడం జరిగింది. అలాగే మిత్రుని కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం గాని ఎవరైనా ఆర్థిక సహాయం చేసి వారిని ఆదుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు, బంధుమిత్రులు, వారి తోటి చదువుకున్న మిత్రులు పాల్గొన్నారు.





## బనకంచెర్ల ప్రాజెక్టులను ఆపుతామని అడిగిన వారి మీద బురద చల్లడం సరికాదు

**ఎఫ్ పి ఓ చైర్మన్ ఏలేటి. వెంకటరెడ్డి**

**చిన్నకోడూర్,జూన్ 19(సిద్దిపేట పవర్):** తెలంగాణ తీవ్రత అన్యాయం చేసిన కనవచర్ల ప్రాజెక్టును ఆపండి.. ఒకవేళ కాకపోతే చెప్పండి మేము కూడా రైతుల సాగు తాగునీటి అవసరం కోసం మీకు సహకరిస్తాం. ఈ సందర్భంగా ఎఫ్ పి ఓ చైర్మన్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ చీటికిమాటికి పనికిమాలిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావులపై అనుచిత వ్యాఖ్యలు మాట్లాడితే సహించేదే లేదని వాపోయారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని మాత్రం బాబు వద్ద తాకట్టు పెట్టిన రాజకీయాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం దని అన్నారు. ఈ కార్యక్రమంలోని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మండల. రాఘవరెడ్డి, మూసర్ల .మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ జేరిపోతుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.